# ANDHRA SREEBHASHYA.

# ఆంధ్రశ్రీభాష్యము.

౮౫
3-1890

భగవద్రామానుజాచార్యులవారిచే
బోధాయనవృత్త్యనుసారముగా రచియింపఁబడిన
బ్రహ్మసూత్రభాష్యము.

హానరెబిల్ శ్రీరాజా గోడేనారాయణగజపతిరాయనింగారి

సెలవుప్రకారము

శ్రీపరవస్తు శ్రీనివాసజగన్నాథస్వామి అయ్యవారలుంగారిచేఁ
దెనుఁగుసేయఁబడి

వారి సెలవుప్రకారమె

ముద్రింపఁబడినది.

౪ సంచిక.

PUBLISHED BY

Sree Paravastu Sreenivasa Jagannadhaswami Ayyavaralugaru.

Printed by N. Subbarow at the Arsha Press.

Vizagapatam, 1890.

ప్రకాశింపుచున్నది. నేను సుఖవంతుఁడనని నట్లు నేను తెలిసికొనుచున్నానని యనుకొనును. కాఁబట్టి తనకై ప్రకాశింపుచుండుట (తెలియఁబడుచుండుట) యనెడి అజడత్వము జ్ఞానమునందు లేదు. అందువలన తన యాత్మను గూర్చి తన సత్త (ఉనికి) చేతనే సిద్ధించెడి జడము కాని అహమ్ (నేను) అనెడి శబ్దము యొక్క యర్థమే యాత్మ. జ్ఞానము తెలియఁబడునదియగుటయు నాతనితోడి సంబంధమువలన వచ్చినదే. దానింబట్టి వచ్చినదే కదా, జ్ఞానము కూడ సుఖాదులవలె తనకాధారమగు జీవునిమట్టుకు ప్రకటమగుటయు మిగిలినదానిం గూర్చి ప్రకటము కాకపోవుటయును. కాఁబట్టి జ్ఞానము మాత్రమే యాత్మ కాదు. తెలిసికొనువాఁడై అహమ్ (నేను) అని చెప్పఁబడువాఁడె ఆత్మ.

౮౦. అనుభూతి (జ్ఞానము) పరమార్థముగా విషయము లేనిదియు నాధారము లేనిదియు నగుచు భ్రాంతిచేత జ్ఞాత (తెలిసికొనువాఁడు) గాఁ దోఁచుచున్నది, ముత్తెపుచిప్ప వెండిగాఁ దోఁచునట్లు, ఆధారము లేని భ్రమము సంభవింపదు గదా, అని చెప్పినది యుక్తము కాదు. అట్లయినచో నెదుట నుండెడి కాంతిగల ద్రవ్యముగా వెండి మొదలగునవి తెలియఁబడునట్లు, అనుభూతి (జ్ఞానము) నేనే అని, అనుభవించువాఁడును అనుభూతి సామానాధికరణ్యమున (అనుభూతిశబ్దమును అహమ్ అను శబ్దమును విశేషణవిశేష్యములగునట్లు) తోచవలయును. పరిష్కృతముననో వేఱుగాఁ దోఁచుచుండెడి యీ యనుభూతి (జ్ఞానము) అహమ్ (నేను) అను శబ్దమున కర్థమగువానికి విశేషణము (ధర్మము) అగుచున్నది. దండము గలవాఁడు దేవదత్తుఁడు అనునప్పుడు దండము దేవదత్తునకు విశేషణమగునట్లు. నేను అనుభవింపుచున్నాను అని యొకదా తోఁచుట. ఇట్లు ఆత్మ యర్థమును (నేను అను దానిని) అనుభూతితోఁ గూడినదానిగాఁ దెలియఁజేయుచుండెడి నేను అనుభవింపుచున్నాను అనెడి జ్ఞానము, దండము గలవాఁడు దేవదత్తుఁడు అనెడి జ్ఞానము దండమును మాత్రమే యవలంబించుననునట్లు, విశేషణమగు జ్ఞానమును మాత్రమే యవలంబించియున్నదని యెట్లు సాధింపఁబడును?

౮౧. నేను స్థూలమైనవాఁడను అని యిట్లు దేహమే ఆత్మ యనెడి యభిమానము (భ్రమము) కలిగినవాఁడె జ్ఞాత (తెలిసికొనువాఁడు)

గాఁ దెలియఁబడుటను జ్ఞాతృత్వముకూడ అసత్యమే అనిచెప్పుటయుక్తముకాదు. అట్లైనచో ఆత్మగాఁ దెలియఁబడిన యనుభవమునకుఁ గూడ మిథ్యాత్వము (అసత్యత్వము) తటస్థించును. అదియును దేహాత్మాభిమానముకలవానికే తెలియఁబడుచున్నది. మిగిలినవానినన్నిటినిం బోఁగొట్టెడి తత్త్వజ్ఞానముచే బాధింపఁబడదుగాన ననుభూతి (జ్ఞానము) అసత్యము కాదు, అందువేని, ఇట్లే జ్ఞాతృత్వము (తెలిసికొనువాఁడగుట) గూడ నసత్యము కాదు.

౪౨. వికారములులేనియాత్మకు జ్ఞాననునెడిక్రియకు కర్తయగుటయనెడి జ్ఞాతృత్వము (తెలిసికొను వాఁడగుట) సంభవింపదు, ఇందువలన జ్ఞాతృత్వము వికారస్వరూపమైనదిగాన జడమై వికారములకు స్థానమై అవ్యక్తపరిణామమైన (ప్రకృతివికారమైన) యహంకారమనెడి ముడియందున్నది గాన నాత్మకు జ్ఞాతృత్వములేదు, ఇఁకనేమన్నను,—అంతఃకరణరూపమైనయహంకారమునకే, జ్ఞాతృత్వము కర్తృత్వము మొదలగునవి రూపము (రంగు) మొదలగువానివలె తెలియఁబడువానిధర్మములు, ఆత్మకర్తయనియు అహమ్ (నేను) అనెడి జ్ఞానముచేఁ దెలియఁబడునదియు నంగీకరించినయెడను దేహమువలె ఆత్మకాకపోవుటయు పరాక్కు (మఱియొకఁడు దానికి తెలియఁబడునది) అగుటయును జడమగుటయును ప్రసక్తించును, అనిచెప్పునదియును యుక్తముకాదు. అంతఃకరణరూపమైన యహంకారము, దేహమువలెనే యచేతనంబును ప్రకృతి పరిణామంబును దృశ్యంబును (తెలియఁబడునదియు) పరాక్కును పరార్థంబు (మఱియొకనికొఱకైనదియు) నయినది. జ్ఞాతృత్వము (తెలిసికొనువాఁడగుట) అనునది చేతనునకు అసాధారణమైన (మఱియొకదానియందుండక వానియందు మాత్రమెయుండునదియైన) స్వభావము (ధర్మము).

౪౩. ఫలితార్థము. దేహము మొదలగునది దృశ్యత్వము (తెలియఁబడుట) పరాక్త్వము (మఱియొకఁడు దానికి తెలియుట) మొదలగుహేతువులచేత వానికి విరుద్ధములైన ద్రష్టృత్వము (తెలిసికొనువాఁడగుట) ప్రత్యక్త్వము (తనకుతాను తెలియుట) మొదలగువానినుండి ఎట్లు భేదింపుచున్నదో, ఇట్లు, అంతఃకరణరూపమైన అహంకారముగూ

డ ఆద్రవ్యమెయగుటను ఆహేతువులచేతనె ఆధర్మములనుండి భేదిం
పుచున్నది. ఈ విరోధమువల్లనే అహంకారమునకు జ్ఞాతృత్వము (తె
లిసికొనువాఁడగుట) లేదు. జ్ఞానమగుట లేని యట్లె - జ్ఞానమగుట
అజ్ఞానమునకు కర్మమైన యహంకారమునకెట్లు లేదో, అట్లె జ్ఞాతృ
త్వము (తెలిసికొనువాఁడగుట) కూడ అజ్ఞానమునకు కర్మమైన దానికి
అంగీకరింపఁబడఁగూడదు. జ్ఞాతృత్వము వికారాత్మకమైనది కాదు. జ్ఞా
తృత్వమనఁగా జ్ఞానమనెడి గుణమునకు ఆధారమగుట. జ్ఞానము
గూడ నిత్యుఁడైన వీనికి స్వభావసిద్ధమైన ధర్మముగాన నిత్యము. ఆత్మ నిత్య
మగుట (॥౨॥౩॥౧౮॥) నాత్మా శ్రుతేః ఇత్యాదిసూత్రములలోఁ జెప్పఁ
బడును. (॥౨॥౩॥౧౯॥) జ్ఞోఽత ఏవ అను సూత్రమున జ్ఞః (తెలిసికొనువాఁ
డు) అని చెప్పుట చేత జ్ఞానమునకాధారమగుటగూడ స్వాభావికమని
చెప్పఁబడఁగలదు. ఈతఁడు జ్ఞానస్వరూపుఁడైయుండియె, రత్నము
మొదలగునవి కాంతికి ఆధారమగునట్లు, జ్ఞానమునకు ఆధారమగుట
విరుద్ధము కాదని చెప్పఁబడినదిగదా. స్వయముగా పరిచ్ఛేదము లేనిదే
యైన జ్ఞానము, సంకోచమునకును (తగ్గుటకును) వికాసమునకును (వి
రివియగుటకును) తగినదని నిరూపించెదము. కాఁబట్టి క్షేత్రజ్ఞావస్థ
(సంసారియైయున్నస్థితి) యందు కర్మముచేత సంకోచించిన స్వరూ
పముకలదై వాని వాని కర్మములకు తగినట్లు తారతమ్యముగా నుండును.
ఇంద్రియముల ద్వారమువనే ప్రసరించును. ఇట్లు ఇంద్రియ ద్వారము
న ప్రసరించుటను బట్టియె, జ్ఞానము కలుగుచున్నది, జ్ఞానము పోయి
నది, అనెడి వ్యవహారము ప్రవర్తించుచున్నది. ఇట్లు జ్ఞానము ప్రస
రించుటయనెడి వికారము జీవునకుఁగలదు. అది స్వాభావికము కాదు. మ
రియేమన్నను, కర్మమువలన వచ్చినది, కావున నాత్మ వికారము లేని స్వ
రూపము గలవాఁడె. ఇట్టి వికారమైన జ్ఞాతృత్వము జ్ఞానస్వరూపుఁడై
న యాత్మకే కాని నొకప్పుడును జడమైన యహంకారమునకు జ్ఞాతృ
త్వము సంభవించుట లేదు.

౭౩. అహంకారము జడస్వరూపమైనను దానికి సన్నిధానము
చేత (జ్ఞానసంపర్కము చేత) చిచ్ఛాయాపత్తివలన జ్ఞాతృత్వము సం
భవింపవచ్చును, అనియందురేని, చిచ్ఛాయాపత్తి యనఁగా నేమి? అ

హంకారచ్ఛాయాపత్తి జ్ఞానమునకా, లేక జ్ఞానచ్ఛాయాపత్తి అహంకారమునకా? అహంకారమునకు జ్ఞానచ్ఛాయాపత్తియనఁగూడదు. ఎందువల్లనంటేని, జడమైన జ్ఞానమునకు జ్ఞాతృత్వమును మీరంగీకరింపలేదు. జ్ఞానమునకు అహంకారచ్ఛాయాపత్తియనియును అనఁగూడదు. ఎందువల్లనంటేని వెనుకఁజెప్పినచొప్పునయాయహంకారమునకు జ్ఞాతృత్వము సరిపడదు. ఇంతియెకాక రెండును కంటికికనఁబడనివి. కంటికికనఁబడనివానికిఛాయ(నీడ)కనుబడుట లేదు.

౪౫. ఇఁకను అగ్నిసంపర్కమువలన ఇనుపముక్కకు వేడికలిగినట్లు జ్ఞానసంపర్కమువలన జ్ఞాతృత్వము తెలియఁబడుచున్నది, అనియందురు. అదియును సరికాదు. జ్ఞానమునందు వాస్తవమైనజ్ఞాతృత్వమును మీరుఅంగీకరింపలేదుగాన దానిసంపర్కమునుపట్టి అహంకారమున జ్ఞాతృత్వమైనను జ్ఞాతృత్వము తెలియఁబడుటయైనను ఎట్లు కలుగును? అచేతనమైన యహంకారమునకు జ్ఞాతృత్వమె సంభవింపదుగాన బొత్తిగా దానిసంపర్కమునుపట్టి జ్ఞానమునందు జ్ఞాతృత్వమైనను జ్ఞాతృత్వము కనఁబడుటయైనను కుదురదు.

౪౬. వాస్తవముగా రెండిటియందును జ్ఞాతృత్వము లేదు, అహంకారము జ్ఞానమునకు అద్దము మొదలగునదివలె అభివ్యంజకమై జ్ఞానమును తనయందున్నదానిగానే అభివ్యంజనముచేయుచున్నదీ, అనుటయును సరికాదు. స్వయంప్రకాశుఁడైనయాత్మకు జడమైన యహంకారముచేత అభివ్యంజనముచేయఁబడుట యుక్తముకాదు. ఈయంశము ఆత్మసిద్ధిలోఁజెప్పఁబడినది.

౪౭. శ్లో॥ శాన్తాఙ్గార ఇవాదిత్యమహంకారోజడాత్మకః। స్వయంజ్యోతిషమాత్మానంవ్యనక్తీతినయుక్తిమత్॥ (ఆరిపోయిననిప్పుసూర్యునివలె జడస్వరూపమైన యహంకారము స్వయంప్రకాశుఁడైన యాత్మను ప్రకాశింపఁజేయుననుట అయుక్తము. సమస్తపదార్థములను స్వయంప్రకాశుఁడగునాని అనుభవమునకు అధీనమైనసిద్ధిగలవికదా. వానికిఅధీనమైన ప్రకాశముకలదైన అచిత్తైన అహంకారము, పుట్టకయు నశింపకయునుండెడి స్వరూపప్రకాశముకలదియును సమ

స్త్రవస్తువులును తెలియఁబడుటకు హేతువునగు అనుభవమును అభివ్యంజనముచేయును, అనుదానింగూర్చి ఆత్మతత్త్వము నెఱింగినవారు పరిహాసింతురు-

౪౮. ఇంతియెకాక అహంకారమునకును అనుభవమునకును స్వభావముంబట్టి విరోధముండుట వల్లనును అనుభవము అననుభూతి(అనుభవముకానిది) కావలసివచ్చుటనును వ్యంక్తృవ్యంగ్యభావము(ఒకట్టొకటివ్యంక్తృ అనఁగా తెలియఁజేయునది యగుటయు ఒకటొకటివ్యంగ్యము అనఁగా తెలియఁజేయఁబడునది యగుటయును) సరిపడదు- ఈయంశము గూడఁ జెప్పఁబడినది- శ్లో॥ వ్యజ్యేత వ్యఞ్జకత్వమన్యోన్యం నచ స్యాత్ ప్రాతికూల్యతః। వ్యఞ్జకత్వేఽననుభూతిత్వమాత్మనః స్యాద్యథా ఘటే (ఒకటిదానికొకటి ప్రతికూలములు అనఁగా విరుద్ధములగుటవలన పరస్పరము వ్యంక్తృ వ్యంగ్యభావము అనఁగా ఒకటొకటివ్యంజకమగుటయు మఱియొకటొకటివ్యంగ్యమగుటయుకుదురదు- ఆత్మవ్యంగ్యమగుటకలుగునేని ఘటమువలె జ్ఞానస్వరూపము కాకపోవుటయుతటస్థించును) సూర్యకిరణములు తమచేఁదెలియఁజేయఁబడెడి హస ్తముచేతఁదెలియఁజేయఁబడుటవలె జ్ఞానముచేతఁదెలియఁజేయఁబడెడి యహంకారముచేఁదెలియఁజేయఁబడుటజ్ఞానమునకుయుక్తమె అనుటసరిపడదు- సూర్యకిరణములు హస్తముచేతఁదెలియఁజేయఁబడుటలేదు- మఱియేమన్నను- కరతలము (అఱచేయి) చేతను అడ్డగింపఁబడినవై, సూర్యకిరణములు, దట్టమైనంతనె మిక్కిలి స్ఫుటముగాఁదెలియఁబడుచున్నవి- కాఁబట్టి కరతలము ఆకిరణములుదట్టమగుటకు హేతువగుటమాత్రమెకాని అభివ్యంజకము(తెలియఁజేయునది)అగుటలేదు-

౪౯. ఇంతియెకాక ఈజ్ఞానస్వరూపుఁడగు నాత్మకుఅహంకారముచేఁగలిగెడి అభివ్యక్తి (స్ఫుటపడుట) యెట్టిది? పుట్టుకకాదు- స్వతస్సిద్ధుఁడు (మఱియొకటిదానివలనఁగలుగనివాఁడు) అగుటను మఱియొకటిదానిచేఁబుట్టింపఁబడువాఁడుగా నంగీకరింపఁబడలేముగదా- అతఁడుప్రకాశించుట(తెలియఁబడుట)యునుకాదు- (ఆత్మజ్ఞానమెకదా)- జ్ఞానముమఱియొకటిజ్ఞానముచేఁదెలియఁబడుటను మీరంగీకరింపలేదుగదా- ఈహేతువుననె ఆత్మనుతెలిసికొనుటకు సాధన

ములగువానికి సహాయముచేయుటయునుగాదు- ఆసహాయము రెండు విధములు- అందొకటి, తెలియవలసినదానికి ఇంద్రియములతో సంబంధముకలుగుటకు హేతువగుట- అదియెట్లన్నను,జాతిని (గోత్వము మొదలగుదానిని)గ్రహించునప్పుడు,వ్యక్తి (గోవు మొదలగునది), నేత్రము మొదలగు నింద్రియములతో జాతికిసంబంధమును కలుగఁజేయునట్లును, తనముఖమును తానుజూచికొనునప్పుడు అద్దముతనముఖమునకును తనకంటికిని సంబంధమునుకలుగఁజేయునట్లును- రెండవది తెలిసికొనువానియందుండెడికల్మషమును(పాపమును)పోఁగొట్టుట- అదియెట్లన్నను,పరతత్త్వమును తెలియఁజేసెడిశాస్త్రమునకు, శమదమాదులు, తెలిసికొనువానియందుండెడి పాపమును బోఁగొట్టి సహాయమగుట- ఈయంశము ప్రాచీనులచేఁగూడఁ జెప్పఁబడినది- శ్లో॥ కరణానామభూమిత్వాన్నతత్సంబన్ధహేతుతా (ఆత్మ ఇంద్రియములకు విషయముకాదుగాన ఇంద్రియములతోడి సంబంధమునకు హేతువగుటయభివ్యక్తికాదు-)అని-

౫౦. ఇంతియెకాక జ్ఞానము తెలియఁబడునదిగా నొప్పినను, ఆ సామర్థ్యము, ఆ తెలివికిసాధనములగువానికిసహాయముచేయునని చెప్ప శక్యముకాదు- ఆసహాయము తెలియఁబడవలసిన దాని తెలివిపుట్టుటకుఅడ్డములగువానిని పోఁగొట్టుటచేఁగావలయును- ఎట్లన్నను; రూపము(రంగు)మొదలగువాని తెలివిపుట్టుటకుఅడ్డమగుచీకటినిపోఁగొట్టుటచేఁగంటికిదీపము మొదలగునదిసహాయముచేయునట్లు- ఇచ్చట అట్టిది పోఁగొట్టవలసినది కనఁబడదు- జ్ఞానస్వరూపమైన యాత్మయందు ఆయాత్మనుగూర్చిన తెలివిపుట్టుటను అడ్డగించునదియునహంకారముచేఁబోఁదగినదియునగునదియెద్దియును లేదు- అజ్ఞానమున్నదేయంటిరేని, అజ్ఞానముఅహంకారముచేఁబోగొట్టఁబడఁదగినదిగానంగీకరింపఁబడలేదు- జ్ఞానమేకదా యజ్ఞానమునుపోఁగొట్టునది- ఇదిగాక అజ్ఞానము జ్ఞానమునాశ్రయించియుండుట సంభవింపదు- అజ్ఞానమునకును జ్ఞానమునకును ఆశ్రయంబును (ఆధారంబును) విషయంబునొకటియెయగుటను, తెలిసికొనువాఁడగుటయును విషయమగుటయును లేనిజ్ఞానమాత్రమేయైన సాక్షియందు అజ్ఞానముండుట

సంభవింపదు- జ్ఞానమున కాధారమగుటకు ప్రసక్తి లేని ఘటము(కుండ) మొదలగునది యజ్ఞానమున కాధారమగుట యెట్లు లేదో, అట్లే యట్టి జ్ఞానముకూడ జ్ఞానమునకు ఆధారమగుట లేదుగాన అజ్ఞానమున కాధారమగుటయును కూడదు- ఒకఁడు సంవిత్తు (తెలివి) యజ్ఞానమున కాధారమని చెప్పినను అట్లుగా నొప్పిన సంవిత్తు జ్ఞానమునకు విషయము కాదుగాన దానియందుండెడి యజ్ఞానము జ్ఞానముచే నివర్తింపదు- జ్ఞానమెప్పుడును తనవిషయమునందలి యజ్ఞానమునే పోఁగొట్టును- రజ్జువు (త్రాడు) మొదలగుదానియందు వలెనే (త్రాటిని చూచి సర్పమని భ్రాంతిపుట్టినప్పుడు ఇది త్రాడు గాని సర్పము కాదు అనెడి జ్ఞానము తనకు విషయమగు త్రాటియందుఁ గలిగిన సర్పమనెడి యజ్ఞానమును పోఁగొట్టినది)- కాఁబట్టి యొకఁడు స్వప్రకాశమైనను దేనిచేత నైనను సంవిత్తు (జ్ఞానము) నాశ్రయించియుండెడి యజ్ఞానము పోఁగొట్టఁబడదు- సత్తు (ఉండునది) అని కాని అసత్తు (లేనిది) అని కాని చెప్పఁదగని యజ్ఞానము యొక్క స్వరూపమును నిరూపించుట శక్యము కాదని ముందు చెప్పఁబడఁగలదు- జ్ఞానప్రాగభావరూపమగు నజ్ఞానము, జ్ఞానము పుట్టుటకు విరోధి కాదుగాన దానిని పోఁగొట్టుటచే జ్ఞానసాధనముల కెట్టి యుపకారంబును లేదు- [అభావము నాలుగు విధములు- భేదమనియును అత్యంతాభావమనియును ప్రాగభావమనియును నాశమనియును- అందు భేదమనునది కాకపోవుట- ఎట్లన్నను- గోవు (ఎద్దు) మహిషము (దున్నపోతు) కాదు- అనునప్పుడు మహిష భేదము అనఁగా దున్నపోతు కాకపోవుట ఎద్దుయందు కలదు- అత్యంతాభావమనఁగా లేకపోవుట- ఎట్లన్నను- ఇచ్చట ఘటము (కుండ) లేదు- అనునప్పుడు ఘటాత్యంతాభావము అనఁగా కుండ లేకపోవుట ఈస్థలమునఁ గలదు- ఈ యత్యంతాభావమును సాధారణముగా అభావమనియె వాడెదరు- ఎట్లన్నను, ఘటాభావము పటాభావము అని- ఒక వస్తువు పుట్టక ముందు ఆవస్తువు పుట్టువఱకును ఆవస్తువు లేకపోవును గాన ఆ లేకపోవుటను ప్రాగభావమనియెదరు- ఘటప్రాగభావము, పటప్రాగభావము అనియిట్లు చెప్పుదురు- ప్రకృతమున జ్ఞానప్రాగభావమనునది ఒక తెలివి పుట్టకముందు ఆ తెలివి లేకపోవుట- ఇఁక నాశమనునది ఒక వస్తు

పు చెడినప్పైని ఆవస్తువులేకపోవుట- ఘటనాశము పటనాశము అని యిట్లు చెప్పుదురు- ఘటధ్వంసముపటధ్వంసమని కూడ వ్యవహరింతురు-] కాబట్టి పపరికారముగానును అనుభూతికి(జ్ఞానమునకు)అహంకారముచేతను అభివ్యక్తి సంభవింపదు.

౫౧. అభివ్యంగ్యమును తనయందున్నట్లు అభివ్యంజనముచేయుట అభివ్యంజకముల స్వభావమనుట సరికాదు- ఎందువల్లనంటేని, దీపము మొదలగువానియందుఅట్లుకనఁబడుటలేదు- జ్ఞానఁబును దానిసాధనంబును వానికిఉపకరించునదియునుగూడ, పదార్థము ఉన్నదిఉన్నట్లు తెలియుటకుతగినస్వభావముకలవి- అదియును స్వతః ప్రామాణ్యన్యాయముచేత సిద్ధించినది- (స్వతఃప్రామాణ్యమనఁగా జ్ఞానము యథార్థమును తెలియఁజేయునదియగుటగూడ ఆజ్ఞానమునందె తెలియఁబడుట) ఇంతియెకాక అద్దముమొదలగునది ముఖముమొదలగుదానికి అభివ్యంజకమెకాదు- మఱియేమన్నను, చక్షుస్సుయొక్క తేజస్సుప్రతిఫలించుట(Reflection)యనెడిదోషమునుకలుగఁజేయును- ఆదోషమువలనఁగలిగినదేముఖముమొదలగునదితాఱుమాఱుగాఁగనఁబడుట- అభివ్యంజకము వెలుగుమొదలగునదియే-ప్రకృతముననట్లు,అహంకారముచేత, స్వయంప్రకాశమైన జ్ఞానమునందు,అట్టిదోషముకలుగుటసంభవింపదు- వ్యక్తికిజాతి ఆకారముగాన జాతి వ్యక్తియందున్నట్లు కనఁబడునుగాని వ్యక్తికి వ్యంగ్యమగుటనుకాదు- కాఁబట్టి అంతఃకరణమైన అహంకారమందున్నట్లు జ్ఞానము తెలియఁబడుటకు, స్వభావమునఁగానీ దోషమువలనఁగానీ కారణమేదియును లేదుగాన, అహంకారమునకు జ్ఞాతృత్వమైనను అట్లుతెలియఁబడుటయైనను సంభవింపదు- కాఁబట్టి స్వయముగానె జ్ఞాతగాసిద్ధింపుచున్న అహమ్ శబ్దార్థమె ప్రత్యగాత్మ- జ్ఞానమాత్రముకాదు-అహమ్ అనిచెప్పఁబడుటలేదేని జ్ఞానమునకుఁగూడ ప్రత్యక్త్వముసిద్ధింపదు, అనిచెప్పఁబడినదిగదా-

౫౨. తమస్సనెడిగుణముచేత ఆక్రమింపఁబడుటవల్లనును పరాగర్థములయొక్క (మఱియొకడానిచేఁదెలియఁబడువానియొక్క) అనుభవములేకపోవుటవల్లనును అహమ్ అనెడిఅర్థము ప్రత్యేకము

గానును స్ఫుటముగానును తెలియఁబడుట లేకపోయినను మేలుకొ
నువఱకును అహమ్ (నేను) అనియొక్క విధముగానే ఆత్మస్ఫురించుట
వలన నిద్రయందుఁగూడ అహమ్(నేను) అనఁబడుట తప్పదు- మీరు అంగీక
రించిన అనుభూతికిని అట్లే ప్రసిద్ధి యనవలసియున్నది- నిద్రపోయి
లేచినవాఁడెవ్వఁడును,—అహమ్ (నేను) అని చెప్పఁబడనిదై మిగిలి
న పదార్థములకంటె విలక్షణమైనయాకారముకలదైన జ్ఞానమైన నే
ను, అజ్ఞానమునకు సాక్షిగానుంటిని—అని యీవిధమైన నిద్రాకాలమం
దలి అనుభవమును పరామర్శించుట(తలంచుట) లేదు- నిద్రపోయి లే
చినవాఁడు నేను సుఖముగా నిద్రించితిననికదా తలంచును- ఈ తలం
పుచేత అప్పుడుగూడ అహమ్ (నేను) అని చెప్పఁబడెడి ఆత్మయె సుఖ
ముకలవాఁడగుటయు జ్ఞాత (తెలిసికొనువాఁడు) అగుటయు తెలియఁబ
డుచున్నది- ఇప్పుడు సుఖముకలుగునట్లు అప్పుడు నిద్రబోతిననియె ఈ
తలంపు అని చెప్పందగదు- ఈ తలంపు ఇట్టిస్వరూపముకలది కాకపో
వుటయె ఇందుకు హేతువు- అహమ్ (నేను) అని చెప్పఁబడెడి ఆత్మ అస్థి
రుఁడుగాన అప్పటి అహమ్ శబ్దార్థము సుఖముకలవాఁడగుటను
తలంచుట సంభవింపదనఁగూడదు- ఎందుచేతనంటేని, నిద్రించుటకు
ముందు అనుభవింపఁబడిన వస్తువును నిద్రించి లేచినవాఁడు ఇదినాచే
తఁ జేయఁబడినది, ఇదినాచేత ననుభవింపఁబడినది, నేను దీనిని పలికితిని,
అని యిట్లు తలంచుచున్నాఁడు- ఇంతకాలమును నేనేమియు తెలిసికొన
కుంటిని అనికూడ తలంచుచున్నాఁడే యంటిరేని, అయిననేమి? ఏమియును
తలంపకుంటినని అన్నియు నిషేధింపఁబడినవి అంటిరేని, అట్లుకాదు-
నేను తెలిసికొంటిని అని అహమ్ శబ్దార్థమైన తెలిసికొనువాఁడు అ
నువర్తింపుచునే యున్నాఁడు- తెలియఁబడు వానినన్నిటింగూర్చికదా యీ
నిషేధము- ఏమియుఁ దెలిసికొనకుంటినను నిషేధము అన్నిటినింగూర్చి
నదయ్యెనేని మీకు అభిమతమగు అనుభూతికూడ నిషేధింపఁబడినది కా
వలసివచ్చును- నిద్రాసమయమున అనుసంధింపఁబడుచుండెడి, అహ
మర్థమై జ్ఞాత(తెలిసికొనువాఁడు)యయినయాత్మను, అహమ్(నేను)
అని పరామర్శించి ఏమియు నెఱుంగకుంటినని ఆతని జ్ఞానమె నిషేధింపఁ
బడుచుండఁగా ఆకాలమున నిషేధింపఁబడుచుండెడి జ్ఞానము సిద్ధిం

చుననియును, అనువర్తింపుచుండి జ్ఞాతయయిన అహమర్థము సిద్ధింపదనియును, నేనేమియు నెఱుంగకుంటిననెడి ఈపరామర్శము (తలంపు) చేత నేసాధింపఁబోవుచున్న నీవు, ఈసాధించుటను అచేతనములయెడుట జరిగింపవలసినది- నన్నుగూడ నేనెఱుంగకుంటినని అహమర్థము గూడనప్పు డనుసంధింపఁబడకపోవుట తోఁచుచున్నదేయంటిరేని, తమరు, తమయనుభవములోనుఁ దమమాటలోను నుండెడి విరోధమును గూడ నెఱుంగరు- నేను నన్ను తెలిసికొనకుంటిననిగదా అనుభవంబును మాటయును- నన్ను అని ఏమి నిషేధింపఁబడుచున్నదని శంకింతురేని, మీరడుగునదియుక్తమె- దానిం జెప్పెదము- అహమర్థమైనజ్ఞాత అనువర్తింపుచునే యుండుటను వానిస్వరూపము నిషేధింపఁబడుటలేదు- మఱియేమన్నను, మేలుకొనినసమయమున అనుసంధింపఁబడుచుండెడి వర్ణాశ్రమాదివైశిష్ట్యము(వర్ణము ఆశ్రమము మొదలగువానితోఁ గూడియుండుట)అహమర్థమునకు నిషేధింపఁబడుచున్నది- నేను నన్నెఱుంగకుంటినన్నప్పుడు, దానివిషయములను ఏర్పఱుపవలసియున్నది- జాగ్రదవస్థలో (మేలుకనియున్నప్పుడు) అనుసంధింపఁబడెడి జాతిమొదలగువానితోఁగూడిన అహమర్థము నన్ను అనునంశమునకు విషయము- నిద్రావస్థయందు ప్రసిద్ధమై విశదముగాని తనయనుభవమాత్రము గల అహమర్థము నేను అనునంశమునకు విషయము- నేనిచ్చట నిద్రించియున్నవాఁడననియు నేనిట్టివాఁడననియు నన్ను నేనెఱుఁగకుంటిని అనియేకదా అనుభవప్రకారము-

౫౩. ఇంతియుకాక నిద్రయందు ఆత్మ అజ్ఞానమునకు సాక్షిగానుండునని కదా మీమతము- సాక్షిత్వమనఁగా ప్రత్యక్షముగాఁ దెలిసికొనువాఁడగుటయేకదా- తెలిసికొనకున్నవానికి సాక్షిత్వము లేదుగదా- లోకమునందును వేదమునందునుగూడ తెలిసికొనువాఁడె సాక్షియని చెప్పఁబడునుగాని తెలివిమాత్రము సాక్షియని చెప్పఁబడదు- మహాత్మయగు పాణినిగూడ (౫।౨।౯౧) సాక్షాద్ద్రష్టరి సంజ్ఞాయామ్ అని ప్రత్యక్షముగాఁ దెలిసికొనువానియందె సాక్షిశబ్దము సాధించెను- ఆ యీ సాక్షి తెలిసికొనుచున్నానని తోఁచుచున్నవాఁడై అస్మదర్థమే కాన అప్పుడు అహమర్థము తోఁపకయుండుట ఎట్లు?- తన

కుఁదానుప్రకాశింపుచున్నప్పుడు నేనుఅనియె ప్రకాశింపుచుండునుగాన, నిద్రమొదలగు వానియందుఁగూడను ఆత్మప్రకాశింపుచున్నవాఁడై నేనుఅనియెప్రకాశింపుచున్నాఁడని సిద్ధమైనది-

౫౪. మోక్షదశయందు అహమర్థము అనువర్తింపదనుటయు యుక్తముకాదు- అట్లయినచో ఆత్మనశించుటయె మోక్షమని ప్రకారాంతమున(మఱియొకవిధమున) చెప్పఁబడినదగును- అహమర్థము ధర్మమాత్రముకాదు- అట్లయియుండినచో అదిపోయినను అవిద్యనివర్తించినప్పుడువలె స్వరూపము నిలువవచ్చును- మీదిమిక్కిలి ఆత్మయొక్కస్వరూపమే అహమర్థము- జ్ఞానముఆత్మయొక్కధర్మము- నేను తెలిసికొనుచున్నాను, జ్ఞానమునాకుఁగలిగినది, అనియిట్లు అహమర్థమునకు ధర్మముగానే జ్ఞానముతోఁచుచున్నది- ఇంతియెకాక ఎవ్వఁడు, పరమార్థమునఁగాని భ్రాంతిచేతఁగాని ఆధ్యాత్మికము మొదలగు (౪ పేజి॥ ౧ పేరా॥) దుఃఖములచేత దుఃఖింపుచు నేనుదుఃఖము కలవాఁడనని తలంచునో, తరువాతను, ఈదుఃఖసమూహమునంతయు మఱిపుట్టకుండునట్లు పోఁగొట్టికొని నేనుస్వస్థత కలవాఁడను ఎట్లగుదును! అని మోక్షాభిలాషకలవాఁడగునో, వాఁడెఆ మోక్షముయొక్క సాధనమందుఁబ్రవర్తించును- మోక్షసాధనమును ఆచరించుటచేత, నేనె లేకపోదునని తలంచునేని, వీఁడు మోక్షపుజోలికయినంబోవఁడు- తరువాతను అధికారిలేకపోవుటను మోక్షశాస్త్రమెల్లను ప్రమాణము కాకపోవలసివచ్చును- అహమ్ అనుదానిచేతఁజూపఁబడిన ప్రకాశమాత్రము మోక్షమందునిలుచునంటిరేని, దీనిచేతనేమి ప్రయోజనము? నేనునశించినను ప్రకాశమాత్రము ఉండుననుకొని బుద్ధిపూర్వకముగాఁ బనిసేయు వాఁడొకఁడైనను ప్రవర్తింపఁడుగదా- కాఁబట్టి తెలిసికొనువాఁడుగా సిద్ధించుచున్న అహమర్థమెప్రత్యగాత్మ- ఆప్రత్యగాత్మ ముక్తియందుఁగూడ నేననిప్రకాశించును; తనకుఁదానే ప్రకాశించువాఁడగుటవలన; ఎవ్వఁడెవ్వఁడు తనకుఁదానె ప్రకాశించునో, వాఁడెల్ల నేననియె ప్రకాశించును; అట్లుప్రకాశించువాఁడుగా సిద్ధ, ఉభయవాదులకును సమ్మతుఁడైన సంసారియగునాత్మయెఉదాహరణము; ఏదినేనని ప్రకాశింపదో అదితనకుఁబ్రకాశింపదు; ఇందును ఘటము మొ

దలగునది దృష్టాంతము; ఈముక్తాత్మ తనకుఁబ్రకాశింపుచున్నాఁడు; అందువలన ముక్తుఁడు నేననియె ప్రకాశించును. నేనని ప్రకాశించుటచేత ముక్తుఁడు జ్ఞానములేనివాఁడగుటయు సంసారియగుటయు ప్రసక్తించునని శంకింపఁబనిలేదు. ఎందువల్లనంటేని;- అజ్ఞుఁడగుటయు సంసారియగుటయు మోక్షమునకు విరుద్ధములు. ఇంతియె కాక అహమ్ (నేను) అనితోఁచుట అజ్ఞత్వాదులకు హేతువుకాదు. అజ్ఞానము స్వరూపాజ్ఞానమైనను అన్యథాజ్ఞానమైనను విపరీతజ్ఞానమైనను అయియుండవలెను. అహమ్ (నేను) అనియె ఆత్మయొక్క స్వరూపము గాన, స్వరూపజ్ఞానరూపమైన అహమ్ అనెడిజ్ఞానము అజ్ఞత్వమును సంపాదింపదు. ఇఁక సంసారిత్వము నెట్లుసంపాదించును? దానికి విరోధిగాన దానినినశింపఁజేయును.

౫౫. బ్రహ్మమె అన్నిటికి నాత్మయనేడి ప్రత్యక్షముచేత అజ్ఞానమంతయు నిశ్శేషముగాఁబోయినవారైన వామదేవాదులకుఁగూడ ఆత్మానుభవము అహమ్ (నేను) అనియె కానఁబడుచున్నది.

(బృ॥౩॥౪॥౧౦) తద్ధైతత్పశ్యన్నృషిర్వామదేవః ప్రతిపేదే, అహంమనురభవం సూర్యశ్చ (ఆయీబ్రహ్మమును జూచుచున్నవాఁడై వామదేవఋషి నేనుమనువునైతిని, నేనుసూర్యుఁడనైతిని, అని తెలిసికొనెను. అనఁగా నేనుశరీరముగాఁగలవాఁడగు భగవంతుఁడె మనువు శరీరముగాఁగలవాఁడు అనుట.)

(                ) అహమేవ చవర్త్తామిభవిష్యామి (నేనేయున్నాను, నేనేయుండఁగలను,) ఇవిమొదలయిన శ్రుతులుకలవు.

౫౬. మిగిలినయజ్ఞానములకన్నిటికి విరోధియైనదియు సత్తుఅనిమాత్రము చెప్పఁబడునదియునగు పరబ్రహ్మముయొక్క వ్యవహారంబునిట్లు (నేననియె).

(ఛా॥౬॥౩॥౨॥) హన్తాహమిమాస్తిస్రో దేవతాః (అనుప్రవిశ్య= నేనుఈమూడుదేవతలనుం బ్రవేశించి- హంత అనునది సంతోషము తెలియఁజేయును)

(ఛా॥౬॥౨॥౩॥) బహుస్యాంప్రజాయేయ (ఆబ్రహ్మము, నేనువిస్తారముకావలయును, పుట్టవలయును, అనిసంకల్పించెను)

(ఐత॥౧॥౧॥) స ఈక్షత లోకాన్నుసృజా ఇతి (అపరమాత్మ లోకములను నేను సృజింపవలయునని సంకల్పించెను)

(భగ॥౧౫అ॥౧౮శ్లో॥) యస్మాత్ క్షరమతీతోహమక్షరాదపిచోత్తమః। అతోస్మిలోకే వేదేచ ప్రథితః పురుషోత్తమః॥ (నేను ఎందువలన క్షరము అనఁగా సమస్తభూతసమూహమును అతిక్రమించితినో, అక్షరముకన్నను అనఁగా ముక్తస్వరూపముకన్నను ఉత్తముఁడనో, ఇందువలన, లోకమందును వేదమునందును పురుషోత్తముఁడనని ప్రసిద్ధుఁడనైతిని)

(భగ॥౧౦అ॥౨౦శ్లో॥) అహమాత్మా గుడాకేశ (ఓ యర్జునుఁడా నేను అన్నిటికిని ఆత్మను)

(భగ॥౨అ॥౧౨శ్లో॥) నత్వేవాహం జాతునాసం (నేను ఒకప్పుడు లేకుంటినన్నమాట లేదు)

(భగ॥౭అ॥౬శ్లో॥) అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రళయస్తథా (నేను సమస్తమైన జగత్తునకును ఉత్పత్తికారణంబును ప్రళయకారణంబును అగుచున్నాను)

(భగ॥౧౦అ॥౮శ్లో॥) అహం సర్వస్య ప్రభవో మత్తస్సర్వం ప్రవర్తతే (నేను అంతటికిని ఉత్పత్తికారణము-నావలననే అంతయు ప్రవర్తింపుచున్నది-)

(భగ॥౧౨అ॥౭శ్లో॥) తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్ (మృత్యువుతోఁ గూడిన సంసారమనెడి సముద్రమునుండి వారలను ఉద్ధరించువాఁడను నేనే)

(భగ॥౧౪అ॥౪శ్లో॥) అహం బీజప్రదః పితా (నేను బీజము అనఁగా విత్తనము నిచ్చెడి తండ్రిని)

(భగ॥౭అ॥౨౬శ్లో॥) వేదాహం సమతీతాని (అతిక్రమించినవానిని నేనెఱుంగుదును)

౫౭. ఇచ్చట నొక్కశంక కలుగును- నేను అనునదియె ఆత్మయొక్క స్వరూపమైనయెడల అహంకారమును క్షేత్రములలోఁ జేర్పభగవంతుఁడెట్లు ఉపదేశించెను?

(భగ॥౧౩అ॥౫శ్లో॥) మహాభూతాన్యహంకారో బుద్ధిరవ్యక్తమే

నవ(మహాభూతములును, అహంకారంబును, బుద్ధియును, అవ్యక్తం
బును)అని

౫౮. ఇట్లని శంకకుత్తరము చెప్పఁబడును- స్వరూపమునుప
దేశించునప్పుడు అంతటను అహమ్ అనియె ఆత్మనుపదేశించుటవల్ల
నున్ను, ఆత్మస్వరూపము అట్లె తెలియఁబడుటవల్లనును అహమ్ అని
ప్రత్యగాత్మయొక్క స్వరూపము-అవ్యక్తము(ప్రకృతి)యొక్క పరి
ణామవిశేషమగు నహంకారము క్షేత్రములలోఁజేరియుండుట భగ
వంతునిచేత నుపదేశింపఁబడినది- అది, ఆత్మకాని దేహమున అహమ్
అనెడిబుద్ధికలుగుటకు హేతువగుటచే, అహంకారము అని చెప్పఁబ
డుచున్నది- ఈయహంకారశబ్దమునకు అభూతతద్భావమున(అదికానిది
అదియగుటయందు)చ్విప్రత్యయమును కలుగఁజేసి వ్యుత్పత్తిచేయవల
యును- ఈయహంకారమె గొప్పవారలనవమానము చేయుటకు హేతు
వై శాస్త్రములలో గర్వమను పేరను తఱచుగా విడువవలసినదిగాఁజె
ప్పఁబడుచున్నది- కాఁబట్టి బాధకమేమియులేని నేననెడిజ్ఞానము
సాక్షాత్తుగానాత్మను తెలియఁజేయునదియె- శరీరమునందుఁగలిగెడి నే
ననెడిజ్ఞానము అవిద్యయె(అజ్ఞానమె)- ఈయంశము మహాత్మయగు
పరాశరునిచేఁజెప్పఁబడినది-

(వి॥పు॥౬అం॥౭అ॥౧౦-౧౧శ్లో॥) శ్రూయతాంచాప్యవిద్యా
యాస్స్వరూపం కులనన్దన। అనాత్మన్యాత్మబుద్ధిర్యా(ఓకులశ్రేష్ఠుఁడా!
అవిద్యయొక్క స్వరూపము వినఁబడవలయును-ఆత్మకానిదానియందు ఆ
త్మయనెడి బుద్ధియేది కలదో)-

౫౯. జ్ఞానమాత్రమె ఆత్మయైనయెడను ఆత్మకానిదానియం
దు ఆత్మయనెడియభిమానము(జ్ఞానము), శరీరము జ్ఞానముఅని తోఁచు
టయె యైయుండవలెను- జ్ఞాత(తెలిసికొనువాఁడు)అని తోఁచుటకాఁ
గూడదు-కాఁబట్టి తెలిసికొనువాఁడగు అహమర్థమె యాత్మ- ఆత్మసి
ద్ధియందుఁగూడ నిట్లు చెప్పఁబడినది-

౬౦. శ్లో॥ అతఃప్రత్యక్షసిద్ధత్వాదుక్తన్యాయాగమాన్వయాత్ ।
అవిద్యాయోగతశ్చాత్మా జ్ఞాతాఽహమితి భాసతే॥ (ఇట్లు ప్రత్యక్షసిద్ధుఁ
డగుటవల్లనున్ను, చెప్పఁబడినయుక్తులు, ప్రమాణవచనములు, వీనిసను

న్వయమువల్లనను, అవిద్యయనఁగా దేహాత్మాభిమానముకుదురుటవ
ల్లనను,ఆత్మ తెలిసికొనువాఁడు-అహమ్(నేను)అనితోఁచుచున్నాఁడు-]

౬౧. శ్లో॥ దేహేంద్రియమనః ప్రాణధీభ్యోఽన్యోఽనన్యసాధనః। ని
త్యోవ్యాపీప్రతిక్షేత్రమాత్మాభిన్నస్స్వతస్సుఖీ(దేహముఇంద్రియము
లు, మనస్సు ప్రాణము,వీనికంటెనన్యుఁడును, స్వయంప్రకాశుఁడును,ని
త్యుఁడును,మిక్కిలిసూక్ష్ముఁడగుటచేఅచేతనములన్నిటియందునుప్రవే
శించువాఁడును, ప్రతిశరీరంబును భిన్నుఁడైనవాఁడును, స్వయముగా
సుఖముకలవాఁడును, ఆత్మ)

౬౨. దోషమూలమగుటను అన్యథాసిద్ధిని(గత్యంతరమును) ఊ
హింపనవకాశముకలదుగాన భేదమునన్నిటనివలంబించియున్న ప్ర
త్యక్షముశాస్త్రముచేత బాధింపఁబడఁదగినది, అనిచెప్పినయెడల,-ఆ
దోషమేదియోచెప్పవలసియున్నది- దానింబట్టికదా మీరుప్రత్యక్ష
మునకు అన్యథాసిద్ధిని చెప్పితిరి-అనాదిగానుండెడిభేదవాసనయె దోష
మన్నచో, భేదవాసనతిమిరాదులవలె వస్తువును ఉన్నది ఉన్నట్లు
కాక విపరీతముగాఁదెలియఁజేయుట మీకుమతియెచ్చటనైనందెలిసి
యున్నదా? ఈశాస్త్రవిరోధము చేతనే తెలియఁబడఁగలదంటిరేని
అన్యోన్యాశ్రయమువచ్చును- శాస్త్రమువిశేషములన్నియు లేనివస్తు
వును తెలియఁజేయునదియను నిశ్చయము కలిగినపయిని భేదవాసన
దోషమని నిశ్చయింపఁబడును- భేదవాసనదోషమని నిశ్చయింపఁబడి
నపయిని శాస్త్రమువిశేషము లెవ్వియులేనివస్తువును తెలియఁజేయు
నది యని నిశ్చయింపఁబడును, అనిఅన్యోన్యాశ్రయము- ఇంతియెకాక భే
దవాసనమూలముగాఁగలదగుటను ప్రత్యక్షము అయథార్థమైనయెడ
ను శాస్త్రముకూడ నవిద్యామూలముగాఁగలదిగాన అట్లేకావలసివ
చ్చును- ఇఁకను,- శాస్త్రము దోషమూలమైనను, ప్రత్యక్షముచేఁదెలి
యఁబడిన భేదములనన్నిటిని పోఁగొట్టెడి జ్ఞానమునకు హేతువగు
టనుపరముగాన (తరువాతిదిగాన)ప్రత్యక్షమునకు బాధకము, అని
యందురు- అదిసరికాదు- దోషమూలముఅని తెలిసినపయిని పరత్వము
(తరువాతిదగుట)ఏమియుంజేయఁజాలదు- త్రాటినిచూచిసర్పమనుకొ
నుటవలనభయముకలుగఁగా వీఁడు భ్రాంతుఁడని ఎఱింగినవాఁడొకఁడు

డు ఇదిసర్పముకాదు భయపడకుమనిచెప్పినను భయమునివర్తించుట కానఁబడదు- శాస్త్రముదోషమూలమగుట శ్రవణసమయమునందె తెలియఁబడినది- మననము మొదలగునవి శ్రవణమువలనఁగలిగినదియు అన్నిభేదములను పోఁగొట్టునదియునగుబ్రహ్మాత్మైకత్వవిజ్ఞానము (బ్రహ్మంబును తనయాత్మయును ఒక్కటియే యనెడిజ్ఞానము)యొక్కయభ్యాసము స్వరూపముగాఁగలవె- ఇంతియెకాక,ఇదిశాస్త్రము, ఇదిదోషము నూహింపనవకాశములేనిది, ప్రత్యక్షముదోషమునూహింపనవకాశముగలది, అనినీకుదేనిచేతఁదెలిసినది? స్వతస్సిద్ధమై విశేషములన్నియు లేనియనుభవము దీనిందెలియఁజేయదు- అదేవిషయము తెల్పియు లేనిదిగాన శాస్త్రమునుగూడ విషయీకరింపదు- ఇంద్రియములవలనఁగలిగెడిప్రత్యక్షము దోషమూలకమగుటను విపరీతార్థము(ఒక్కవిధముగానున్న విషయమును మఱియొకవిధముగాఁదెలియఁజేయునది) గానదానిచేతఁగూడఁదెలియఁబడదు- మిగిలినప్రమాణములన్నియుంగూడ ఈప్రత్యక్షమూలముగాఁగలవియేకదా- కాఁబట్టి మీపక్షమును సాధించెడిప్రమాణములను ఒప్పకపోవుటవలన మీయిష్టము సిద్ధింపదు- వ్యావహారికమైన ప్రమాణప్రమేయ వ్యవహారముమాకును గలదంటిరేని,- వ్యావహారికమనఁగానెట్టిది? ఆపాతప్రతీతి సిద్ధమై (చూచాయగాఁదెలియఁబడినదై)యుక్తులచేవిమర్శింపఁబడినచోనట్టె నిలువనిది వ్యావహారికమంటిరేని,- దానిచేతనేమిప్రయోజనము? ప్రమాణముగాఁదెలియఁబడినను యుక్తులచే బాధింపఁబడుటను ప్రమాణముచేయవలసిన కార్యమునుజేయదుగదా- ఒకప్పుడు ఇట్లందురు, శాస్త్రంబును ప్రత్యక్షంబునుగూడనవిద్యామూలకములేయైనను ప్రత్యక్షముచేఁదెలియఁబడినది శాస్త్రముచే బాధింపఁబడుట కానంబడుచున్నది, శాస్త్రముచేఁదెలియఁబడెడిసత్తును(ఉండునదియు) అద్వితీయంబు(రెండవదిలేనిదియు) నగుబ్రహ్మము తరువాతిదానిచే బాధింపఁబడుటలేదుగాన విశేషములేమియులేని జ్ఞానమాత్రమైనబ్రహ్మమె పరమార్థము, అని- అదియుక్తముకాదు- బాధింపఁబడకపోయినను దోషమూలకమగునది పరమార్థముకాకపోవుట నిశ్చయింపఁబడును-

౬౩. ఫలితార్థము- కాచము మొదలగు నేత్రదోషములెవ్వియు

లేనిపురుషు లెవ్వరును చూడనిపర్వతగుహలో నివసించుచున్నవారును, త
మకుఁదిమిరదోషమున్నదని యెఱుఁగనివారును నగుకొందఱు తిమిరదోషము
గలవారలకు అందఱకును ఒక్కవిధముగానే చంద్రులు ఇద్దఱు అనెడిజ్ఞాన
ముకలుగుచున్నది- అచ్చట బాధకజ్ఞానము లేకపోయినంతమాత్రముచేత
అది అసత్యము కాకపోవుట లేదుగాన ఆజ్ఞానమునకు విషయమైనద్విచం
ద్రత్వము (ఇద్దఱు చంద్రులు కలుగుట) గూడ అసత్యమే- అయథార్థ
జ్ఞానమగుటకు హేతువు దోషమే కదా; అట్లే బ్రహ్మజ్ఞానముగూడ
అవిద్యామూలకముగాన తనకువిషయమగు బ్రహ్మముతోఁగూడ నస
త్యమే కావలయును- ఈవిషయమున ప్రయోగములు (ప్రసంగతర్కము
లు) గూడఁ గలవు- వివాదాస్పదమైన బ్రహ్మము అసత్యము; అవిద్యగల
వానికి పుట్టినజ్ఞానమునకు విషయమగుటను; ప్రపంచమువలెనె- బ్ర
హ్మము అసత్యము; జ్ఞానమునకు విషయమగుటవలన; ప్రపంచము
వలెనె- బ్రహ్మము అసత్యము; అసత్యమైన హేతువువలనఁ గలిగినజ్ఞా
నమునకు విషయమగుటను; ప్రపంచమువలెనే-

౭౮- స్వప్నమునందలి యేనుఁగు మొదలగువాని జ్ఞానము అ
సత్యమైనను సత్యమైన శుభాశుభజ్ఞానమునకు హేతువగునట్లు అవి
ద్యామూలకమగుటచే నసత్యమైన శాస్త్రముగూడ పరమార్థమైన
బ్రహ్మమును గురించిన జ్ఞానమునకు హేతువగుట విరుద్ధము కాదు
అని చెప్పఁగూడదు- ఎందువల్లనంటేని, స్వప్నమునందలి జ్ఞానము అ
సత్యము కాదు- అందు విషయములకే కదా మిథ్యాత్వము- వానికే కాని
జ్ఞానమునకు బాధకనఁబడుట లేదుగదా- నేను స్వప్నవేళను అనుభ
వించిన జ్ఞానముగూడ లేదని ఎవ్వనికైనం దోచుటలేదుగదా- జ్ఞానమ
యితేనున్నది, అర్థములు లేవు, అనికదా బాధకజ్ఞానము- మాయఁ
జేయువానియొక్క మంత్రౌషధాదులవలనఁ గలిగినమాయామయజ్ఞా
నముగూడ సత్యమై ప్రీతికిని భయమునకును హేతువగుచున్నది- అ
చ్చట జ్ఞానముగూడ బాధింపఁబడలేదు- విషయములు ఇంద్రియములు
మొదలగు వానిదోషమువలన గలిగిన త్రాడు మొదలగు వానియందలి
సర్పాది జ్ఞానము సత్యమై భయము మొదలగు దానికి హేతు
వగుచున్నది- తానుకల్పఁబడకపోయినను సర్పము దగ్గఱ నుండుటవల

న తానుకలవఁబడినట్లు కనఁబడెడి జ్ఞానము సత్యమైనదె. మరణమునకు కారణమైన శంకావిషజ్ఞానముగూడ సత్యమైనదె. వాస్తవమైన జలాదులయందు ముఖము మొదలగునది కనఁబడుటగూడ వాస్తవముగా ముఖమునందుండెడి విశేషమును నిశ్చయించుటకు హేతువైనదె. ఈజ్ఞానములు పుట్టుకకలవగుటను కార్యకరములగుటను సత్యత్వము నిశ్చయింపఁబడుచున్నది. ఏనుఁగు మొదలగునవి లేనియప్పుడు వానిజ్ఞానములుమాత్రము సత్యమగుటయెట్లు?, అంటిరేని, అదియుక్తముకాదు. జ్ఞానములకు విషయముకలిగియుండుట మాత్రమెకావలసినది. వస్తువుతెలియఁబడుటయె విషయమగుటకు కావలసినది. ప్రకృతమున దోషవశమువల్ల తెలియఁబడుట(స్ఫురించుట) కలిగియెయున్నది. అది(విషయము)బాధింపఁబడినదిగాన అసత్యమని నిశ్చయింపఁబడుచున్నది. బుద్ధిబాధింపఁబడలేదుగాన సత్యమెయని చెప్పఁబడినది.

౮౫. రేఖచేత(లిపిచేత)వర్ణములను తెలిసికొనునప్పుడుగూడ అసత్యమునుపట్టి సత్యమును తెలిసికొనుటలేదు. ఎందుచేతనంటేని, రేఖ సత్యమె. వర్ణస్వరూపముగాఁదెలియఁబడిన రేఖగదా వర్ణజ్ఞానమునకు హేతువు, వర్ణస్వరూపమగుట యసత్యముగాదా యంటిరేని, అట్లుకాదు. అసత్యమైన వర్ణస్వరూపత్వము ఇచ్చట నుపాయమగుటలేదు. లేనిదియు తెలియఁబడనిదియును ఉపాయమగుట కనఁబడదు. ఉపపన్నముసయితముగాదు. ఇఁకనుఆరేఖయందలివర్ణజ్ఞానముకారణమన్నను, అసత్యమునుపట్టి సత్యజ్ఞానములేదు. వర్ణజ్ఞానముసత్యమెకదా. ఇదికాక ఉపాయంబును (సాధనంబును) ఉపేయంబును (సాధ్యంబును)ఒకటియే కావలసివచ్చును. రెండునువర్ణజ్ఞానములగుటలో విశేషములేదుగదా. రేఖతనయందులేని వర్ణస్వరూపముచేతనే ఉపాయమగునెడల ఒకరేఖయె తనయందులేని అన్నివర్ణముల స్వరూపమగుట సులభముగాన, ఒకరేఖను చూచినతోడనే అన్నివర్ణంబుల జ్ఞానమును కలుగవలయును. ఇఁకనుఒక్కొక్కశరీరమందు దేవదత్తుఁడు మొదలగుసంకేతములను చేసినట్లె కంటిచేగ్రహింపఁదగిన ఒక్కొక్కరేఖయందు చెవిచేగ్రహింపఁదగిన ఒ

కొక్కవర్ణముయొక్క సంకేతముంబట్టి ఒకొక్క రేఖ ఒకొక్క వర్ణజ్ఞానమునకు హేతువగునంటిరేని, సరియె. అప్పుడు సత్యమైన దానివలననే సత్యజ్ఞానము కలిగినది. రేఖయును సంకేతంబును సత్యముకదా. రేఖాగవయమును (గౌఅపోతుచిత్తరువును) పట్టి సత్యమైనగవయము తెలియుటకూడ సాదృశ్యమును (సాటిని) పట్టి వచ్చినదె. సాదృశ్యము సత్యమె.

౬౬. శబ్దమొక్కటియే యయి ధ్వని విశేషములచేతను అర్థవిశేషముల జ్ఞానమునకు హేతువైనను అసత్యమును పట్టి సత్యము తెలియఁబడుట లేదు. అనేకధ్వనులచే నభివ్యక్తమగు నొక్క శబ్దమె ఆ యాధ్వనిచేత అభివ్యంగ్యమగు స్వరూపమునుబట్టి అర్థవిశేషములతోడి సంబంధమును గ్రహించుటవలన అర్థభేదముల జ్ఞానము పుట్టుటకు హేతువగును.

౬౭. శబ్దమొక్కటియగుటయును యుక్తముకాదు. అర్థమును తెలియఁజేసెడి గకారము మొదలగునదియె చెవిచేత గ్రహింపఁబడును గాన అదియె శబ్దము. కాఁబట్టి అసత్యమైన శాస్త్రమునఁబట్టి సత్యమైన బ్రహ్మమునుగూర్చిన జ్ఞానము కలుగననుట ఉపపాదింపశక్యము కానిది.

౬౮. శాస్త్రము ఆకాశపుష్పమువలె నసత్యము కాదు; అద్వైతజ్ఞానము కలుగకముందు సత్యమెయని తెలియఁబడును; తత్త్వజ్ఞానము కలిగినపైని గదా శాస్త్రము అసత్యమగుట; అప్పుడు శాస్త్రము అన్నిభేదములు లేని జ్ఞానమాత్రమైన బ్రహ్మము తెలియుటకు సాధనము కాదు; ఎప్పుడు సాధనమగునో అప్పుడు శాస్త్రముండనే యున్నది; కలదనియే కదా తెలియఁబడుచున్నది; అని యందురు. ఇదియుక్తము కాదు. శాస్త్రము లేనియప్పుడు శాస్త్రము కలదనియెడి జ్ఞానము అసత్యమే కదా. అయిననేమి యంటిరేని, దీనివలన నిదిలభించును. అసత్యమైన శాస్త్రమువలనఁ గలిగిన జ్ఞానము అసత్యముగాన, దానికి విషయమైన బ్రహ్మమునకుఁ గూడ అసత్యత్వముచ్చును. ఎట్లంటేని, పొగగా గ్రహింపఁబడిన ఆవిరివలనఁ గలిగిన అగ్ని జ్ఞానము అసత్యముగాన, ఆ జ్ఞానమునకు విషయమైన అగ్నికూడ నసత్యమె. తనకుఁదరువాతను బాధ

కనఁబడకపోవుట యనునది సిద్ధింపదు. శూన్యమే తత్త్వమనెడి వాక్యము చేత దానికిఁగూడ బాధకనఁబడుచు నేయున్నది. అది భ్రాంతిమూలకమం టివేని, ఇదియును భ్రాంతిమూలకమని నీవె చెప్పితివి. తరువాత బాధ లేకపోవుటయు, దానికే. ఇట్లు నిలువని కుయుక్తులను పరిహసించుట యింతతోఁ జాలును.

౬౯. (ఛా॥౬॥౨॥౧॥) సదేవసోమ్యేదమగ్రఆసీత్ (ఈజగత్తు మొదట సత్తు అయియుండెను) అనునది మొదలగు వేదాంతవాక్యము లు, విషయము లేమియు లేనిదియు జ్ఞానమొక్కటియె స్వరూపముగాఁగ లదియునగు వస్తువును మాత్రమె తెలియఁజేయునవి, అనుటయును యుక్తముకాదు. ఒకటి తెలియుటచేత నన్నియును దెలియును అనెడి ప్రతిజ్ఞను ఉపపాదించెడితోవను, సత్ అని చెప్పఁబడెడి పరబ్రహ్మ ము జగత్తునకు ఉపాదానముగుటయును నిమిత్తమగుటయును సర్వ జ్ఞుఁడగుటయును సర్వశక్తులు కలవాఁడగుటయు సత్యసంకల్పుఁడ గుటయు అన్నిటిలోను నుండుటయు అన్నిటికి నాధారమగుటయు అ న్నిటిని నియమించుట యనునివి మొదలుగాఁగల అనేకకల్యాణగుణము లతోఁగూడియుండుటనును, జగత్తంతయును ఆతనికి ఆత్మగాఁగలిగియుం డుటనును తెలియఁజేసి, ఇట్టి బ్రహ్మము ఆత్మగాఁగలవాఁడవు నీవు అ గుచున్నావు అని శ్వేతకేతువునుగూర్చి ఉపదేశించుటకు ప్రవర్తించినది గదా యాప్రకరణము. ఈయంశము వేదార్థసంగ్రహమున విస్తరిం పఁజేయఁబడినది. ఈగ్రంథమునఁగూడ ఆరంభణాధికరణమున (౨అ॥ ౧పా॥౧౫సూ॥) లెస్సగా నుపపాదింపఁబడును.

౭౦. (ము॥౧॥౧॥౫॥) అథపరా యయాతదక్షరమధిగమ్యతే (ఇఁక పరవిద్య, దేనిచేత ఆయక్షరము తెలియఁబడునో) అనుచోటఁగూడ ప్రకృతిసంబంధులగు చెడుగుణములను నిషేధించి నిత్యత్వము (కాలపరిచ్ఛేదము లేనిదగుట), విభుత్వము (దేశపరిచ్ఛేదము లేనిదగుట), సూక్ష్మత్వము సర్వగతత్వము (సూక్ష్మమైనదగుట, దీనిచేతనె అన్నిటిలో నుంజొచ్చియుండుట), అవ్యయత్వము (నాశము లేనిదగుట), భూతయోనిత్వము (సమస్తభూతములకును ఉపాదానకారణమగుట), సర్వజ్ఞత్వము (అన్నిటి నెఱుంగువాఁడగుట), ఇవి మొదలగు కల్యాణగుణములు

లిగియుండుట పరబ్రహ్మమునకుఁ దెలియఁజేయఁబడినది-

౨౧- (తై॥ ౨॥౧॥౧॥) సత్యంజ్ఞానమనన్తంబ్రహ్మ (సత్యమైనదియు జ్ఞానస్వరూపమైనదియు అనంతమైనదియు బ్రహ్మము) అనుచోటఁగూడ, "సామానాధికరణ్యమనునది అనేకవిశేషణములతోఁగూడిన యొకయర్థమును తెలియఁజేయును" అనెడి వ్యుత్పత్తిచేత నిర్విశేషవస్తువుసిద్ధించుటలేదు- ప్రవృత్తినిమిత్తములు (శబ్దముప్రవర్తించుటకు హేతువులైనయర్థములు) భిన్నములై ఒకయర్థమును చెప్పుటగదా సామానాధికరణ్యము (విశేషణవిశేష్యభావము)- అందుసత్యజ్ఞానాదిపదములకు ముఖ్యార్థములైనగుణములతోఁగాని ఆయాగుణములకు విరోధులగునాకారములకు విరోధులగునాకారములతోఁగాని ఒకవస్తువునందె పదములన్నియుఁబ్రవర్తించుటలో నిమిత్తములువేఱుగానుండుటను ముఖ్యముగానాశ్రయింపవలసినది- ఇంతమాత్రము విశేషముగలదు- ఒకపక్షమునపదములు ముఖ్యార్థములగును; రెండవపక్షమున వానికి లక్షణ (ముఖ్యముకానియర్థమునుచెప్పుట) వచ్చును- అజ్ఞానము మొదలగువానికి విరోధియగుట వస్తుస్వరూపమాత్రమేయనవీలుగాదు- ఒకపదముచేతనేస్వరూపము తెలియఁబడినదిగాన మిగిలినపదములనుప్రయోగించుటనిరర్థకముకావలసివచ్చును- అట్లగుచుండఁగా సామానాధికరణ్యముగూడసిద్ధింపదు- ఎందువల్లనంటేని ఒకవస్తువునందుప్రవర్తించుచున్నపదములకు నిమిత్తభేదము ఆశ్రయింపఁబడలేదు- అర్థమొకటియేయయివిశేషణములు భేదించుటచేత విశిష్టత్వము (విశేషణములతోఁగూడియుండుట) భేదించుటవలనఁగలిగిన యనేకార్థత్వము, పదములసామానాధికరణ్యమునకు విరోధికాదు- ఒకవస్తువే అనేకవిశేషణములతోఁగూడియుండుటను తెలియఁజేయునదియె సామానాధికరణ్యము- భిన్నప్రవృత్తినిమిత్తానాం శబ్దానామేకస్మిన్నర్థేవృత్తిస్సామానాధికరణ్యమ్ (ప్రవృత్తినిమిత్తములుభేదించియున్నశబ్దములు ఒకయర్థమునఁబ్రవర్తించుట సామానాధికరణ్యము) అనికదా వైయాకరణులుచెప్పుచున్నారు-

౨౨. (ఛా॥ ౬॥ ౨॥ ౧) ఏకమేవాద్వితీయమ్ (ఒకటియె- రెండవది లేనిది) అనుచోటనద్వితీయపదముగుణముంబట్టికూడ రెండవది

యుండుటను సహింపదు; కాఁబట్టి సర్వశాఖాప్రత్యయన్యాయంబున
కారణవాక్యంబులన్నియు అద్వితీయంబగు (రెండవదిలేని) వస్తువును ప్ర
తిపాదించుటను ఒప్పవలసినది; ఇట్లు కారణముగాఁ జెప్పఁబడిన అ
ద్వితీయబ్రహ్మమునకు (తై॥౨॥౧) సత్యంజ్ఞానమనన్తంబ్రహ్మ అ
నిలక్షణము చెప్పఁబడుచున్నది; కాఁబట్టి లక్షణము చెప్పనుద్దేశింపఁబడి
న బ్రహ్మము నిర్గుణమె; అట్లు కానిచో నిర్గుణంనిరంజనమ్ (గుణము
లు లేనిది సంసారము లేనిది) అనునీ మొదలగువానితో విరోధము గూ
డవచ్చును; అని చెప్పినదియు యుక్తము కాదు. అద్వితీయపదము జ
గత్తునకు ఉపాదానమగు బ్రహ్మమునకు తనకంటె మఱియొకఁ డధిష్ఠా
త లేఁడని తెలియఁజేయుచు విచిత్రమైన శక్తి కలుగుటను ప్రతిపాదించు
ను. అట్టి విచిత్రశక్తి కలుగుటను ప్రతిపాదించునదియె, (ఛా॥౬॥౨॥౩)
తదైక్షతబహుస్యాం ప్రజాయేయేతి తత్తేజోఽసృజత (ఆ బ్రహ్మము నే
ను విస్తారము కావలయును పుట్టవలయును అని సంకల్పించెను. అది తేజ
స్సును సృజించెను) అనునది మొదలగునది. విశేషమేమియును చెప్పక
అద్వితీయమని చెప్పినంతమాత్రమున మఱియొక నిమిత్తము మాత్రము లే
దనుటయనియెట్లు తెలియఁబడుచున్నదంటిరేని,—సృజింపఁ గోరిన బ్ర
హ్మము ఉపాదానకారణమగుట (ఛా॥౬॥౨॥౧॥) సదేవసోమ్యేదమ
గ్ర ఆసీదేకమేవ అని తెలియఁజేయఁబడినది. కార్యము పుట్టునప్పు
డెల్ల నిమిత్తముండుట స్వభావముగాన స్ఫురింపవలసినది మఱియొ
క నిమిత్తమే కాన అదియె అద్వితీయపదముచేత నిషేధింపఁబడుచున్నద
ని తెలియఁబడుచున్నది. అన్నిటిని నిషేధించునెడను మీచే నంగీకరిం
పఁబడినవై సాధింపనుద్దేశింపఁబడిన నిత్యత్వము మొదలగునవి గూడ ని
షేధింపఁబడినవి కావలయును. సర్వశాఖాప్రత్యయన్యాయము ఇచ్చ
టమీకు విరుద్ధమైన ఫలమును కలుగఁజేయును. సర్వశాఖలయందును
కారణముతో నన్వయించెడి సర్వజ్ఞత్వము మొదలగు గుణములను ఇ
చ్చట నుపసంహరించుటకు (చేర్చుటకు) హేతువగును. కాఁబట్టి కా
రణ వాక్యము స్వభావమును బట్టి (తై॥౨॥౧॥౧॥) సత్యం జ్ఞానమన
న్తం బ్రహ్మ అనుదానిచేత విశేషములతోఁ గూడిన వస్తువె ప్రతిపా
దింపఁబడునని తెలియఁబడుచున్నది.

౨౩. నిర్గుణవాక్యములతో విరోధముగూడ లేదు-(          )
నిర్గుణం నిరఞ్జనమ్ (గుణములు లేనిదియు సంసారము లేనిదియు)
(శ్వే॥౬॥౧౯॥)నిష్కళం నిష్క్రియం శాన్తమ్(అవయవములు లేనిదియు కదలిక లేనిది(యు) శాంతమైనదియు)ఇవి మొదలగు నిర్గుణశ్రుతులు ప్రకృతిసం(బంధ)ములైన చెడుగుణములనుగూర్చినవి- జ్ఞానమాత్రమె స్వరూ(పమ)నెడి శ్రుతులుగూడ బ్రహ్మము జ్ఞానస్వరూపమని తెలియ(జే)యుచున్నది- అంతమాత్రముచేత విశేషము లేవియు లేని జ్ఞానమే. అర్థముకాదు- తెలిసికొనువాఁడె జ్ఞానస్వరూపముగాఁగూడ నుండవచ్చును- జ్ఞానస్వరూపుఁడైనవానికె జ్ఞానము కలిగియుండుట,మణి, ద్యుమణి(సూర్యుడు), దీపము, మొదలగువానివలె యుక్తమెయని వెనుకఁజెప్పఁబడినది-

౨౪. అన్నిశ్రుతులును జ్ఞాతయగుటనె తెలియఁజేయుచున్నవిగదా-

(ము॥౧॥౧॥౧౦॥)యస్సర్వజ్ఞస్సర్వవిత్ (అన్నిస్వరూపములనెఱిఁగినవాఁడు అన్నిప్రకారములనెఱిఁగినవాఁడు)

(ఛా॥౬॥౨॥౩॥)తదైక్షత(ఆబ్రహ్మముతలంచెను)

(          )సేయం దేవతైక్షత(ఆయీదేవతతలంచెను)

(ఐత॥౧॥౧॥) స ఈక్షత లోకాన్నుసృజా ఇతి(అతండు లోకములను సృజింపవలయునని తలంచెను)

(కఠ॥౫॥౧౩॥) నిత్యోనిత్యానాంచేతనశ్చేతనానామేకో బహూనాం యో విదధాతి కామాన్ (నిత్యుఁడును చేతనుఁడును అనఁగా తెలివి గలవాఁడును ఒకఁడునగు నెవ్వఁడు నిత్యులును పెక్కండ్రునగు చేతనులు కోరువానిని కలుగఁజేయుచున్నాఁడో)

(శ్వే॥౧॥౯॥జ్ఞాజ్ఞౌ ద్వావజావీశనీశౌ (ఒకఁడు సర్వజ్ఞుఁడును మఱియొకఁడు అజ్ఞుఁడునైనవారును, ఒకఁడు ఈశ్వరుఁడును మఱియొకఁడు ఈశ్వరుఁడుగాని వాఁడునైనవారును అగు,ఇద్దఱును పుట్టుకలేనివారె)

(శ్వే॥౬॥౭॥)తమీశ్వరాణాంపరమంమహేశ్వరం త... నాంపరమంచ దైవతమ్। పతింపతీనాంపరమంపరస్తాద్...

వనేశమీడ్యమ్। నతస్యకార్యంకరణంచవిద్యతేనతత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే।పరాస్యశక్తిర్వివిధైవ శ్రూయతేస్వాభావికీజ్ఞానబలక్రియాచ।(ఈశ్వరులకు అనఁగా అధికారులకు మిక్కిలి గొప్పఈశ్వరుఁడైనవాఁడును, దేవతలకుగొప్పదేవతయయినవాఁడును, అధిపతులకుమిక్కిలి గొప్పయధిపతియైనవాఁడును, సమస్తలోకములకు నధిపతియయినవాఁడును, స్తోత్రముచేయఁదగినవాఁడునగు ఆదేవునిధ్యానముచేతుముగాత- ఆతనికిశరీరంబును లేదు- ఇంద్రియంబును లేదు- వానితోసమానుఁడైనవాఁడు కనఁబడఁడు- వానికంటె నధికుఁడునుకనఁబడఁడు- ఈతనికి గొప్పదియును అనేకవిధములైనదియునగుశక్తి చెప్పఁబడుచున్నది- స్వభావసిద్ధమగు జ్ఞానంబును బలంబును, పనియనఁగా నియమించుటయును గూడఁజెప్పఁబడుచున్నవి-)

(ఛా॥౮॥౧॥౫॥)ఏషఆత్మా౽పహతపాప్మావిజరోవిమృత్యుర్విశోకోవిజిఘత్సోఽపిపాసస్సత్యకామస్సత్యసంకల్పః(ఈయాత్మపుణ్యపాపములులేనివాఁడును, ముదిమిలేనివాఁడును, మరణములేనివాఁడును, దుఃఖములులేనివాఁడును, ఆకలిలేనివాఁడును, దప్పికలేనివాఁడును, కోరవలసినవిఅన్నియుకలవాఁడును, అడ్డులేని సంకల్పముకలవాఁడును-)

౭౫. ఇవిమొదలగుశ్రుతులు జ్ఞానస్వరూపుఁడగు బ్రహ్మమునకు స్వభావసిద్ధములైన జ్ఞాతృత్వము(తెలిసికొనువాఁడగుట)మొదలగుకల్యాణగుణములనుసు హేయగుణములు(చెడుగుణములు)లేకపోవుటనును చెప్పుచున్నవి- అపహతపాప్మఅననది మొదలు అపిపాసః అనువఱకు హేయగుణములను నిషేధించి సత్యకామః సత్యసంకల్పఃఅని బ్రహ్మమునకు కల్యాణగుణములనువిధింపుచున్న(చెప్పుచున్న)ఈశ్రుతియొనిర్గుణవాక్యములయొక్కయును సగుణవాక్యములయొక్కయునువిషయ [illegible] కాఁబట్టి సగుణనిర్గుణవాక్యములకువి[illegible] [illegible] అన్యోన్య[illegible] [illegible]మైన యర్థముకలదని [illegible]

[illegible]

[illegible] (శ్వే॥౬॥[illegible]) [illegible]తే(ఈతనివలసిభయ[illegible]

[illegible] [illegible]సురు [illegible] [illegible]ది- యుచేత బ్రహ్మగుణములను [illegible]

# ప్రకటనము.

ఫెల్లో ఆఫ్ ది యూనివర్సిటీ, రాయబహాదర్, అను బిరుదములు గలిగిన మహారాజశ్రీ వల్లూరి జగన్నాథరావుపంతులుగారిచే ఆంధ్రశారీరకమను పేర శ్రీమచ్ఛంకరభగవత్పాదవిరచితంబగు బ్రహ్మసూత్రభాష్యము తెనుగుచేయంబడి దానిలోని ప్రథమపాదము ముద్రింపింపంబడినది.

దానిని దివాన రెబిల్ శ్రీ రాజా గోడె నారాయణగజపతిరాయనింగారు చిత్తగించి శ్రీభగవద్రామానుజాచార్యవిరచితంబగు శ్రీభాష్యమును గూడ తెనుగుగా రచియింపవలయునని సెలవిచ్చినందున ఈ యాంధ్రశ్రీభాష్యము రచింపనారంభింపంబడినది.

ఇది జిజ్ఞాసువులందఱకును సులభించుటకై శ్రీరాజాగారి సెలవు ప్రకారమే ముద్రింపింపబడుచున్నది.

ఇది నెలకొక ౪౮ పేజీలుగల సంచికలుగాఁ బ్రకటింపఁబడును.

| దీనిచందా. | రు- అ పై- |
|---|---|
| ౬ మాసములకు పోస్టేజితో | ౧-౬-౦ |
| ౧ సంవత్సరమునకు, | ౨-౧౦-౦ |

విశాఖపట్టణము
ఆర్షముద్రాశాల

శ్రీపరవస్తు శ్రీనివాసజగన్నాథస్వామి
అయ్యవారలుగారు

ఈ యాంధ్రశ్రీభాష్యమునకు చందానిచ్చినవారలు.

| మ-రా-రా-శ్రీ- | రు- అ పై |
|---|---|
| తాడివాడ వెంకటరామయ్యగారు | ౨-౧౦-౦ |
| కొమ్మిరెడ్డి శరభయ్యగారు | ౨-౧౦-౦ |

10226